https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంక్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ...అగ్గూ... అన్నట్లు; గటర్ గ్గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

## 102. అత్ తకాసుర్ — సూరతు త్తకాత్సుర్ — 102 سورة التكاثر مكية

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ |
| 1 అధికంగా పొందాలన్న ఆశ మిమ్మల్ని పరధ్యానంలో పడవేసింది. | అల్‌హాకుము త్తకాత్సుర్ (1) | أَلۡهَىٰكُمُ ٱلتَّكَاثُرُ ١ |
| 2 ఆఖరికి మీరు(ఈ ఆశల ఆరాటం లోనే) సమాధులకు చేరుకుంటారు. | హత్తా జుర్‌తుముల్ మకాబిర్ (2) | حَتَّىٰ زُرۡتُمُ ٱلۡمَقَابِرَ ٢ |
| 3 ఎన్నటికీ కాదు. మీరు తొందర గానే తెలుసుకుంటారు. | కల్లా సౌఫ తఅలమూన్ (3) | كَلَّا سَوۡفَ تَعۡلَمُونَ ٣ |
| 4 మరెన్నటికీ కాదు... మీరు చాలా తొందరగానే తెలుసుకుంటారు. | త్సుమ్మ కల్లా సౌఫ తఅలమూన్ (4) | ثُمَّ كَلَّا سَوۡفَ تَعۡلَمُونَ ٤ |
| 5 అది కాదు. మీరు గనక నిశ్చిత జ్ఞానంతో తెలుసుకున్నట్లయితే (అసలు పరధ్యానంలోనే పడి ఉండరు). | కల్లా లౌ తఅలమూన ఇల్‌మల్ యకీన్ (5) | كَلَّا لَوۡ تَعۡلَمُونَ عِلۡمَ ٱلۡيَقِينِ ٥ |
| 6 మీరు నరకాన్ని చూసి తీరుతారు. | ల తరవున్నల్ జహీమ్ (6) | لَتَرَوُنَّ ٱلۡجَحِيمَ ٦ |
| 7 అవును! మీరు దానిని ఖచ్చితంగా కళ్ళారా చూస్తారు సుమా! | త్సుమ్మ ల తరవున్నహా ఐనల్ యకీన్ (7) | ثُمَّ لَتَرَوُنَّهَا عَيۡنَ ٱلۡيَقِينِ ٧ |
| 8 మరి ఆ రోజు (దేవుని) అనుగ్ర హాల గురించి మిమ్మల్ని తప్ప కుండా ప్రశ్నించటం జరుగుతుంది. | త్సుమ్మ ల తుస్‌అలున్న యౌమ ఇజిన్ అనిన్ నఈమ్ (8) | ثُمَّ لَتُسۡـَٔلُنَّ يَوۡمَئِذٍ عَنِ ٱلنَّعِيمِ ٨ |